
ఎదులాపురం: జెండా వందనం చేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం


ఉట్నూర్: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్


బోథ్ : ఎంపీడీవో కార్యాలయంలో..


జైనథ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గోవర్ధన్


బజార్‌హత్నూర్: ఎంపీడీవో కార్యాలయంలో..


ఎదులాపురం: నివాళులర్పిస్తున్న శ్రీకాంత్ రెడ్డి


నిర్మల్ అర్బన్: జెండాను ఎగురవేస్తున్న నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు


ఎదులాపురం: రిమ్స్ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ

ఎదులాపురం, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పంచాయతీల్లో, పోలీసు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా సాయుధ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సీఐలు రమకాంత్, శ్రీనివాస్, సీసీ దుర్గం శ్రీనివాస్, ఎస్ఐ అన్వర్‌ఉల్ హక్, ప్రజాఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో..

ఆదిలాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జోగు ప్రేమేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎదులాపురం, జూన్ 2 : మావల గ్రామ పంచాయితీ కార్యాలయంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జెండా ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రాల రాహుల్, నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

రిమ్స్ ఆవరణలో తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్లాడి రాఘురాం, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో..

జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో అధికారి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఎంవీఐలు మహేశ్‌కుమార్, సురేశ్, ఏవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ జయవంత్‌రావ్, జిల్లా ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధమూ లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## ఉట్నూర్‌లో..

ఉట్నూర్, జూన్ 2 : ఉట్నూర్ మండల పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ మహానాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ జెండాను ఎగురవేశారు.

ఉట్నూర్ రూరల్, జూన్ 2: మండలంలోని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దాసండ్ల ప్రభాకర్, ముజాహిద్, గంగాధర్, సాగర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి..

ఇంద్రవెల్లి, జూన్ 2 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి, ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సునీల్, సహకార సంఘం బ్యాంకుల్లో సీఈవో ధరంసింగ్, పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీకాంత్, అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాథోడ్ గణేశ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రోహిదాస్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నారాయణ, మండలంలోని 28గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, ఆయా పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జైనథ్‌లో..

జైనథ్, జూన్ 2 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్యాం సుందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి కాంబ్లే మధుకర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వివేక్‌కుమార్, సహకార సంఘంలో సీఈవో గంగన్న, పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పురుషోత్తం, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ సాయినాథ్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నార్నూర్, గాదిగూడ మండలాల్లో..

నార్నూర్ ,జూన్ 2 : నార్నూర్, గాదిగూడ మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నార్నూర్ ఎంపీపీ కనక మోతుబాయి, గాదిగూడ ఎంపీపీ ఆడ చంద్రకళ, తహసీల్దార్లు జాడి రాజాలింగం, విజయనందం, ఎంపీడీవోలు జవహర్‌లాల్, రమేశ్ పాల్గొన్నారు.


ఎదులాపురం : అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

## తాంసి మండలంలో..

తాంసి, జూన్ 2: ఎంపీడీవో, తహసీల్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయాల్లో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, ఎస్ఐ శివరాం, పీఏసీఎస్ సీఈవో కేశవ్, నాయకులు పాల్గొన్నారు.

## బోథ్ మండలంలో..

బోథ్, జూన్ 2 : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చందర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేశ్, ఆర్‌డబ్ల్యూఎఫ్ సబ్ డివిజన్‌లో డీఈ దేవయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీలో కార్యదర్శి మనోహర్, బోథ్ జీపీలో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రమేశ్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో ప్రణయ్, బోథ్ పీహెచ్‌సీలో డాక్టర్ ఆర్.రవీంద్ర ప్రసాద్, సోనాల పీహెచ్‌సీలో డాక్టర్ కే నవీన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, జూన్ 2 : బజార్‌హత్నూర్‌లో తహసీల్దార్ శంకర్, ఎంపీపీ అజీడే జయశ్రీ, మండల వ్యవసాయధికారి ప్రమోద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి భీంరావు, పశువైద్యాశాల డా.పర్వేజ్ హైమాద్, ఎస్ఐ వారి శాఖలకు సంబంధించిన కార్యాలయంలో జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో మండల కన్వీనర్ రాజారాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## భీంపూర్ మండలంలో..

భీంపూర్, జూన్ 2 : భీంపూర్‌లో ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ నారాయణరావు, ఎస్ఐ ప్రదీప్‌కుమార్ వారి కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, డీటీ హరీశ్, ఏపీవో సంగీత, గిర్దావర్లు అశోక్, శారద హాజరయ్యారు.

## నిర్మల్ ఎస్పీ, సాయుధ దళ కార్యాలయంలో..

నిర్మల్ అర్బన్, జూన్ 2: నిర్మల్‌లోని ఎస్పీ, సాయుధ దళ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి ఎస్పీ జానకి షర్మిల పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పోలీసులు, ప్రజలు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయాల్లో..

జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారి, ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ మహేందర్, సఖీ కేంద్రంలో డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ శాఖలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్,శాంతినగర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గంగా శంకర్, అర్బన్ కేజీబీవీలో ఎస్‌వో సుజాత జాతీయ జెండాను ఎగురవేశారు.

## రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో...

నిర్మల్‌లోని గాంధీ పార్కులో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎరుగ వేశారు. అనంతరం ట్యాంక్ బండ్ వద్ద గల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. భాగ్యనగర్ కాలనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రావు నివాసంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో..

సారంగాపూర్, జూన్ 2: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సవిత, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో మధుసూదన్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మాధురి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సాయికిరణ్, మార్కెట్ కార్యాలయంలో సెక్రటరీ మధు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మారుతి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాజశేఖర్‌రెడ్డి, దవాఖానలో డాక్టర్ వేదవ్యాస్, జామ్ గురుకులంలో ప్రిన్సిపాల్ రమకళ్యాణి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్‌వో అన్నపూర్ణ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జూన్ 2: ఖానాపూర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు రాజగంగన్న, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అబ్దుల్ మోయిద్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజురా సత్యం జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, జూన్ 2: ఖానాపూర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మామిడి శివరాజ్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ సైదరావు, ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ వంశీమాధవ్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరిత జాతీయ జెండాను ఎగురవేశారు.

## భైంసాలో..

భైంసా, జూన్ 2 : భైంసాలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆయా కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగురవేశారు. ఏరియా దవాఖానలో ఎమ్మెల్యే రామారావు పటేల్ జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

## భైంసా మండలంలో..

భైంసాటౌన్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిషత్, పీఏసీఎస్ కార్యాలయాల్లో, రూరల్ పోలీస్ స్టేషన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రజాక్ అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు.

## దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జూన్ 2 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సర్ఫారాజ్ నవాజ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిషన్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో రమేశ్, మున్యాలతండాలో డీటీ యాదవరావ్, గొడిసేర్యాలలో ఎంపీవో అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ద్వేకర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

## కుంటాల మండలంలో..

కుంటాల, జూన్ 2 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అప్క గజ్జారాం, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపీడీవో రహీం, ఏవో సోమలింగారెడ్డి, ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్గరి లక్ష్మి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో వాటోలి ముత్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి, వైస్ ఎంపీపీ పసుల మౌనిక, నాయకులు పాల్గొన్నారు.

## పెంబిలో..

పెంబి, జూన్ 2: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా కవిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శంకర్‌తో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, స్వప్నిల్ రెడ్డి, గోవింద్, శంకర్ పాల్గొన్నారు.

## ముథోల్‌లో..

ముథోల్, జూన్ 2: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అయేషా, ఐసీడీఎస్ కేంద్రంలో సీడీపీవో, మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జెండాను ఎగురవేశారు.

## లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అడ్వాల పద్మ, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జానకి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## తానూర్ మండలంలో..

తానూర్, జూన్ 2 : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ లింగమూర్తి, మండల పరిషత్, విద్యావనరుల కార్యాలయాల్లో ఎంపీడీవో మోహన్‌సింగ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లోకం సందీప్, హంగిర్గా సొసైటీ కార్యాలయంలో చైర్మన్ నారాయణ్‌రావ్‌పటేల్, పశువైద్యాధికారి గోపాల్ మహజన్, సబ్ స్టేషన్‌లో ఏఈ ప్రదీప్, రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారి సంఘవి, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ సుధీర్, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జాలంసింగ్, పీహెచ్‌సీలో డాక్టర్ రమ్యగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

## దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, జూన్ 2 : దిలావర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమారాణి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ స్వాతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సుమాంజలి, బన్సపల్లి సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ రమణారెడ్డి, ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్దే అక్షర, అనిల్, ఎంపీవో అజీజ్‌ఖాన్ పాల్గొన్నారు.

కుభీర్, జూన్ 2: ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ తూం లక్ష్మి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, సహకార సంఘంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్ జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరుల త్యాగాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, పుప్పాల పీరాజీ, యువకులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 2 : నిర్మల్ వైద్య కళాశాల, దవాఖానలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, ఐసీడీఎస్ ప్రాజెక్టు, సఖీ, బాలల పరిరక్షణ కార్యాలయాల్లో డీడబ్ల్యూవో నాగమణి, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజని, ఆయా ప్రభుత్వ దవాఖానల్లో వైద్యాధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఇంద్రవెల్లి : తహసీల్ కార్యాలయంలో ...


నిర్మల్ అర్బన్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి


ఖానాపూర్: బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ..


పెంబి : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ భుక్యా కవిత


కుభీర్ : జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎన్నీల అనిల్


భైంసాటౌన్ : జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్


దస్తురాబాద్ : తహసీల్ కార్యాలయంలో..


లక్ష్మణచాంద: మండల పరిషత్ కార్యాలయంలో ..


కుంటాలలో..

## సమాచారం లేకుండా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

లోకేశ్వరం, జూన్ 2 : ధర్మోరాలో తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డిప్యూటీ తహసీల్దార్, ప్రత్యేకాధికారి రవీందర్ నాయక్, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి వారికి వారే జరుపుకున్నారని వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న పనుల్లో కూడా ఎటువంటి సమాచారం అందించడం లేదని, సెక్రటరీ ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారని తెలియకుండా ఉందని, దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

నిర్మల్ అర్బన్, జూన్ 2 : నిర్మల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు మారగొండ రాము తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, పట్టణ ప్రజలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తికి రిమాండ్

పెంబి, జూన్ 2: ప్రేమించి మోసం చేసిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన ఘటన పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్ వివరాల ప్రకారం..ఆక్టోనిమాడ గ్రామానికి చెందిన బంక సుమంత్ అలియాస్ భీమేశ్ అదే గ్రామమానికి చెందిన మహిళను కొద్ది నెలలుగా ప్రేమించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను మోసం చేశాడు. పెళ్లి చేసుకోవాలని కోరితే నిరాకిరిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

ఎదులాపురం, జూన్ 2 : రైతులు కోరుకునే డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలతో పాటు ఇతర కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు విత్తనాల దుకాణాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. రాశీ– 659 రకం విత్తనాలు 28 వేల ప్యాకెట్లు జిల్లాకు చేరుకున్నట్లు అలాగే 30వేల ప్యాకెట్లు రానున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామరూపేశ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులు త్వరతగతిన పూర్తి చేస్తాం


అధికారులతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్, జూన్ 2 : జైనథ్ మండలం భోరజ్ నుంచి బేల మండలం ఉపసనాల పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర వరకు భోరజ్, బేల జాతీయ రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్, ఎన్నికల కోడ్ ఉండడం వల్ల తర్నం బ్రిడ్జి నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందన్నారు. ఈ వర్షాకాలంలో రాకపోకలు సాగే విధంగా తరోడ బ్రిడ్జి పక్క నుంచి రూ.3 కోట్ల నిధులతో డైవర్షన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనాలు పంపుతామన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈ సుభాష్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీఆర్పీఎస్ మహిళా కార్యవర్గం ఎన్నిక

ఎదులాపురం,జూన్ 2: షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ (ఎస్సీఆర్పీఎస్)మహిళా విభాగం కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లో మహాప్రజ్ఞా బుద్ధ విహార్‌లో ఎన్నుకున్నారు. ఈ మేరకు ముఖ్యఅతిథిగా ఎస్సీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రత్నజాడే ప్రజ్ఞాకుమార్ హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలిగా ఉజ్వలదులే, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాయవతి ససానే, ఉపాధ్యక్షురాలు నీలబాయివాటోరే, విమలకాంబ్లే, జాయింట్ సెక్రటరీగా సంగితధవనేను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో భుక్తాపూర్ మహిళ అధ్యక్షురాలు పుజాతాడే, గంగుబాయి, మంగళ, సుఖదేవ్, లక్ష్మీబాయి, సిమా ,సుఖదేవ్ పాల్గొన్నారు.

## ఆనంద్ రాజ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

భైంసా, జూన్ 2 : పట్టణంలోని ఏపీ నగర్, రాహుల్ నగర్‌లో గల బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనువడు ఆనంద్ రాజ్ అంబేద్కర్ 64వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రసన్నజిత్ హెమ్లే, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కుభీర్, జూన్ 2: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుభీర్ ఏఎస్ఐ యశ్వంత్ సూచించారు. ఆదివారం పార్డి(కే) గ్రామంలో గ్రామస్తులకు సెల్‌ఫోన్ వినియోగం, అన్నోన్ నంబర్లు, మెస్సేజ్‌లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.